జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 18 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 4

## జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



2 లో...

- నాలుగు రోజులుగా విచారణ పేరుతో కాలయాపన
- రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలోగ్గిన అధికార యంత్రాంగం
- అధికారులు ఇలా ఉంటే... సమస్యల పరిష్కారం ఎలా... ?
- ఆస్పత్రి శుద్ధి కలేనా...?
- గోప్యంగా ఫోర్ మెన్ కమిటీ నివేదిక....
- "మామూలు"గానే విచారణ

# విచారణ... విచారమేనా... ?



◆ హుజురాబాద్, ప్రజాజ్యోతి

ప్రభుత్వాసుపత్రిలో అధికారులు, వైద్యులు, సిబ్బంది చేసే అక్రమాలపై ప్రజా జ్యోతి దినపత్రికలో వచ్చిన " పేరుకే పెద్దాసుపత్రి " కథనానికి స్పందించిన జిల్లా యంత్రాంగం నలుగురు సభ్యులతో కూడిన విచారణ కమిటీ వేసినప్పటికీ గత నాలుగు రోజులుగా విచారణ జరిపినప్పటికీ ఏమో జరుగుతుంది, కొంతమంది అక్రమార్కులకు వేటుపడుతుంది అనుకున్నప్పటికీ విచారమే మిగిలింది. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోవడంపై పుకార్లు షికారు కొడుతున్నాయి. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలోగ్గారో... మామూలుగానే తీసుకున్నారో.. అర్థం కావడం లేదు.

## బాధితులు నేరుగా ఫిర్యాదు చేయాలి



2 లో...

### ఇసుక అక్రమ తవ్వకం
# రవాణాపై కఠిన చర్యలు

– ఇసుక రీచ్ ల పరిశీలన
– జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

*కోరుట్ల, ఫిబ్రవరి 17, ప్రజాజ్యోతి ప్రతినిధి*

ఇసుక అక్రమంగా తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రోజున కథలాపూర్ మండలం సిరికొండ గ్రామం మరియు కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామాల్లోని ఇసుక రీచ్ వాగులను ఆర్డీవో జివాకర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపితే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్, రెవెన్యూ ,మైనింగ్, రవాణా అధికారులు, నిరంతరం నిఘా

మిగతా 2 లో...



## జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

### గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు.

*జగిత్యాల్ క్రైమ్ ,ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి).*

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## బాధితులు నేరుగా ఫిర్యాదు చేయాలి

### ప్రజలకు మరింత చేరువవడమే మా లక్ష్యం

### రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

*గోదావరిఖని , ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి)*

బాధితులు ఎవరైనా మూడవ వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.చట్టప్రకారం పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సోమవారం రామగుండం కమీషనరేట్ పరిధిలోనీ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్ఐ,సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడారు.సమస్య పరిష్కారానికి తగిన సలహాలు ,సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్చందంగా పోలీసు సేవలను వినియోగించుకోవాలని,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలని, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ పని చేస్తుందని కమీషనర్ స్పష్టం చేశారు.

## ఇసుక అక్రమ తవ్వకం, రవాణాపై కఠిన చర్యలు



(మొదటి పేజీ తరువాయి...)

ఉంచాలని అన్నారు. ఎక్కడైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు గుర్తిస్తే వెంటనే పోలీసులు బాధ్యులపై కేసులు నమోదు చేసి చర్య తీసుకోవాలన్నారు. సమన్వయంతో బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి రావాలని,నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, లైట్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ తో పాటు ఒకే ఎంట్రీ ఎగ్జిట్లను ఏర్పాటు చేయాలని , ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని అన్నారు. బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ కోరుట్ల మండలం నాగులపేట గ్రామంలోని శివారులో నిల్వ చేసి ఉన్న డంపు ఇసుక రిచ్ పరిశీలించారు. డంప్ చేసి ఉన్న ఇసుకను వెంటనే సీజు చేయాలని అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ వెంట, ఆర్డీవో జీవకార్ రెడ్డి,కోరుట్ల తహసిల్దార్ ఇట్యాల కిషన్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# విచారణ... విచారమేనా...?

- నాలుగు రోజులుగా విచారణ పేరుతో కాలయాపన
- రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గిన అధికార యంత్రాంగం
- అధికారులు ఇలా ఉంటే... సమస్యల పరిష్కారం ఎలా... ?
- ఆస్పత్రి శుద్ధి కలేనా...?
- గోప్యంగా ఫోర్ మెన్ కమిటీ నివేదిక....
- "మామూలు"గానే విచారణ

**ప్రభుత్వాసుపత్రిలో అధికారులు, వైద్యులు, సిబ్బంది చేసే అక్రమాలపై ప్రజా జ్యోతి దినపత్రికలో వచ్చిన " పేరుకే పెద్దాసుపత్రి " కథనానికి స్పందించిన జిల్లా యంత్రాంగం నలుగురు సభ్యులతో కూడిన విచారణ కమిటీ వేసినప్పటికీ గత నాలుగు రోజులుగా విచారణ జరిపినప్పటికీ ఏమో జరుగుతుంది, కొంతమంది అక్రమార్కులకు వేటుపడుతుంది అనుకున్నప్పటికీ విచారమే మిగిలింది. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోకపోవడంపై పుకార్లు షికారు కొడుతున్నాయి. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గారో... మామూలుగానే తీసుకున్నారో.. అర్థం కావడం లేదు.**

◆ హుజురాబాద్, ప్రజాజ్యోతి

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన, అక్రమాలకు పాల్పడిన అధికారులు, వైద్యులు, సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హుజురాబాద్ లో సర్వత్ర విమర్శలకు తావిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే అవినీతిని నివారించాల్సిన అధికారులే వారికి వత్తాసు పలుకుతూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. నాలుగు రోజులుగా విచారణ పేరుతో కాలయాపన చేస్తూ, అవినీతి అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లో ఆంతర్యం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆస్పత్రిలోని సిబ్బందిని గత నాలుగు రోజులుగా విచారణ పేరుతో జిల్లా కేంద్రానికి పిలిపించి విచారణ జరిపినట్లు తెలిసింది. ఆ విచారణలో ఏం తేలిందో... అవినీతికి పాల్పడిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో... నేటికీ తెలియరావడం లేదు. అవినీతికి పాల్పడిన అధికారిపై చర్యలు తీసుకోకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారో తెలియడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహించే డాక్టర్లతోపాటు మిగిలిన సిబ్బంది కూడా ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తించినప్పటికీ ఇక భవిష్యత్తులో కూడా ఎలాంటి మార్పు ఉండదని చర్చ జరుగుతుంది. ఒకప్పుడు రాష్ట్రంలోనే హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఒక మంచి గుర్తింపు ఉన్నప్పటికీ, ప్రస్తుతం స్థాయి దిగజారిపోతుందని తెలుస్తుంది. ఇక్కడి అధికారులు సిబ్బంది ఎన్ని తప్పులు చేసినా శిక్షించాల్సిన అధికారులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఇక వారు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది. ఇదిలానే జరిగితే భవిష్యత్తులో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేవారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంది. ఇప్పటికే చాలా ప్రైవేట్ ఆస్పత్తులు ప్యాకేజీలు పెడుతూ రోగులను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన ప్రయోజనం లేదని ప్రజలు భావిస్తే సామాన్యునికి న్యాయం ఎలా జరుగుతుందో చెప్పాలంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. శిక్షించే స్థానంలో ఉన్న అధికారులు కూడా రాజకీయ నాయకులకు ఒత్తిళ్లకు తలగుతే సామాన్యులకు న్యాయం ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటే ప్రజల్లో ప్రభుత్వం పై ఉండే నమ్మకం మరింత పెరుగుతుంది. ఆస్పత్రిలో విధులు నిర్వహించే అధికారంతో పాటు సిబ్బంది కూడా ఇకమై తప్పు చేయాలంటే భయపడతారని పలువురు భావిస్తున్నారు. ఏదేమైనాప్పటికీ విచారణ పూర్తి అయిన తర్వాత అక్రమార్కుల పై ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాల్సిందే.

**- "మామూలు" గానే విచారణ**

ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ కమిటీ "మామూలు"గానే విచారణ చేసిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాలుగు రోజుల పాటు విచారణ పేరుతో కాలయాపన చేస్తూ అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు బాహాటంగానే చర్చిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**- ఆసుపత్రి శుద్ధి కలేనా... ?**

ఆసుపత్రిలో కొన్ని రోజులుగా జరుగుతున్న అవినీతి అక్రమాలను బయటపెట్టి బాధ్యులను శిక్షిస్తారని భావించిన ప్రజలకు నిరాశే ఎదురైంది. గత కొన్ని రోజులుగా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి చికిత్సలు చేయకుండా ఏ వ్యాధిగ్రస్తుడైన ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లాలని సిబ్బంది సూచిస్తూ వారి జేబులను కొల్లగొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయంపై పలువురు అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు వారిపై చర్యలు తీసుకునేందుకు జంకుతున్నారు. అధికారం బలం, అంగ బలం ఉన్నందువల్లే వారిపై ఎలాంటి చర్యలు ఉండడం లేదని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు.

**- గోప్యంగా ఫోర్ మెన్ కమిటీ నివేదిక**

జిల్లా అధికార యంత్రాంగం ప్రభుత్వ ఆసుపత్రి పై నలుగురు వ్యక్తులతో కూడిన విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఆ విచారణ కమిటీ ఎవరెవరిని విచారించారో... ఆ విచారణలో ఏం తేలిందో... అనే విషయాలను గోప్యంగా ఉంచుతుంది. నాలుగు రోజులపాటు విచారణ చేసిన అధికారులు విచారణ నివేదికను గోప్యంగా ఉంచడంలో ఆంతర్యం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు. విచారణ వివరాలను బయట పెట్టకుండా, అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తుండడం పట్ల పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రం నాలుగు నాలుగు రోజులపాటు చేసిన విచారణ నివేదికతో పాటు, అక్రమాలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

## తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకుడు కెసిఆర్

### మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు కిషన్ రెడ్డి

*ముత్తారం ఫిబ్రవరి,17 (ప్రజా జ్యోతి)*





తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 71 వ జన్మదిన వేడుకలు మండలంలో మచ్చుపేట, ఓడేడు గ్రామలలో బస్టాండ్ సమీపంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బి.ఆర్ఎస్ అధ్యక్షులు కిషన్ రెడ్డి పలువురు నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రస్థానంలో నిలిపిన గొప్ప నాయకులు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ప్రాణాలను ప్రాణంగా పెట్టి తెలంగాణ సాధించిన మహా వ్యక్తి కేసీఆర్ అని అన్నారు, రాబోయే రోజుల్లో తెలంగాణ పాలన కొరకు ప్రజలు ఎదురుచూస్తున్నారని వారు తెలిపారు. అలాంటి మహా నాయకునితో కలిసి పనిచేయడం మాకు గర్వంగా ఉందని అన్నారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. మండల ప్రజల తరపున కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్రావు, మాజీ పీ ఎస్ సి చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ నూనె కుమార్, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, భూమయ్య, విద్యాసాగర్, శ్రీనివాస్, నాంసాని సమ్మయ్య, షేర్ స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు నరేడ్ల రమేష్ ముష్కే సదానందం కట్ల వీరయ్య, నరెడ్ల రాములు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి

### విద్యను వ్యాపారం,చేయలేదు .... సేవ చేస్తున్న కార్యకర్తలు కాదని.. కార్పొరేట్ వ్యక్తులకు పార్టీల టికెట్

### స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

*కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 17, (ప్రజాజ్యోతి)*

విద్యను వ్యాపారం చేయలేదని .సర్వీస్ చేస్తున్నానని,మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. సోమవారం వాల్మీకి స్కూల్లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజినెస్ చేసేవారు తన లాభం కోసం చూస్తారు గాని నిస్వార్ధంగా సేవ చేయలేరన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కాదని వేల కోట్ల సంపాదించిన కార్పొరేట్ వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇచ్చి,పార్టీలు కార్యకర్తలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. నేడు 40 మంది ఉన్న శాసనమండలిలో ఎలాంటి చర్చ జరుగుతలేదన్నారు. తనను గెలిపిస్తే ఆరు సంవత్సరాల లో ప్రతి నెల జీతం ఒక్కొక్క మండలానికి ఇచ్చి కోచింగ్ సెంటర్లు, రీసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. ఈరోజు ఎమ్మెల్సీ అభ్యర్థులు వేలకోట్ల రూపాయలతో ఎన్నికలకు వస్తున్నారనీ పట్టభద్రులు ఆలోచించాలన్నారు.
వైయస్ రాజశేఖర్ రెడ్డి రియంబర్స్మెంట్ తీసుకొచ్చి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు మాటలు వేశారని, ఇప్పుడు రియంబర్స్మెంట్ రాక చాలా మంది విద్యార్థులు చదువును కొనసాగించలేకపోతున్నారన్నారు. తస్మా తరపున ప్రతి ఒక్క పాఠశాల 500 ఓటర్లను బాధ్యతగా తీసుకొని డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసి తన గెలుపు కోసం ప్రణాళిక రచించామన్నారు. జర్నలిస్టులకు ఇండస్థలాలు, ఉపాధ్యాయులకు సమస్యలను శాసనమండలిలో వినిపిస్తానన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

### ★ కేక్ కట్ చేసి ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు...

### ★ ముఖ్య అతిథులుగా హాజరైన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొత్త వినీత రెడ్డి..

*చిగురుమామిడి ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి)*



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ జన్మదిన వేడుకలను కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డిలు హాజరై కేక్ కట్ చేసి,ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ ఒక తిరుగులేని నాయకుడని,అలుపెరుగని యోధుడని తెలంగాణ స్వరాష్ట్రాన్ని తెచ్చిన సాధకుడు కేసీఆర్ అని చెప్పారు.తెలంగాణలో మళ్లీ రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని వారు తేల్చి చెప్పారు.కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి,మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి,మండల ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,బిసి సెల్ అధ్యక్షులు అనుమాండ్ల సత్యనారాయణ,ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా,సోషల్ మీడియా ఇంచార్జి బొట్ల రవీందర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, మండల నాయకులు దూడ్డేల లక్ష్మినారాయ, గ్రామశాఖ అధ్యక్షులు ఎస్కె సిరాజ్, బుర్ర తిరుపతి, మాజీ సర్పంచ్లు బెజ్జంకి లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్, సన్నీళ్ల వెంకటేశం, నాయకులు నాగెల్లి రాజిరెడ్డి, శెరబందరెడ్డి, మక్బుల్ పాషా, కిష్టారెడ్డి,బొట్ల సురేష్,బొల్లి రవి, పిల్లి శ్రీకాంత్, తిరుపతి,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి కుంపు,కరాటే పోటీల్లో ఐపీఎస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

*సుల్తానాబాద్, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి ):*



సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి కుంపు,కరాటే పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు.ఈ నెల 16వ తేదీ ఆదివారం సిరిసిల్లలో జరిగిన ఫస్ట్ రాష్ట్రస్థాయి కుంపు, కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో జి రిషి వర్ధన్,జి హర్షవర్ధన్ కట, స్పారీ విభాగంలో బంగారు, రజత పతకాలు సాధించారు. ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు. మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వీయ రక్షణకు,ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.

# సింగిల్ విండోను సందర్శించిన హిమాచల్ ప్రదేశ్ బృందం



*చొప్పదండి ,ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):*

చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సోమవారం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘాల అధ్యక్షులు, రాష్ట్ర బ్యాంక్ అధికారులు బృందం సందర్శించింది. 25 మంది సభ్యులు గల బృందానికి పాలకవర్గం స్వాగతం పలికింది.హిమాచల్ ప్రదేశ్ బృందానికి సొసైటీ పనితీరు రైతులకు అందించే సేవలను గురించి వివరించారు. వ్యవసాయ రుణాల రికవరీ 100 శాతం చేస్తున్నామని, ఇతర రుణాలు 85 శాతం వరకు రికవరీ చేశామని తెలిపారు. సొసైటీ సభ్యులకు 10 శాతం డివిడెండ్ అందిస్తున్నామని చెప్పారు. సిబ్బందికి రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో పి డి సి రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, డైరెక్టర్లు కళ్లెం లక్ష్మా రెడ్డి, బండారి కొమురయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు

### ★ పిల్లల పేర్ల డిపాజిట్ చేసి పత్రాలు అందజేత..



*చిగురుమామిడి ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి)*

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన కవ్వంపల్లి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు 2001,2002 కు చెందిన 10వ తరగతి మిత్ర బృందం 22వేలు,చిగురుమామిడి లోకల్ స్నేహితులు 8వేలు మొత్తం కలిసి 30వేల రూపాయలను వారి పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి వా రి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమం లో పెనుకుల తిరుపతి, కయ్యం వసంత,జంగా రజిత, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరు గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి



*జగిత్యాల క్రైమ్,ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి)*

హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఆర్ఎస్ఐ గా పదోన్నతి పొందిన సయ్యద్ తకిఉద్దీన్ కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్. జిల్లా ఆర్మ్డ్ రిజర్వు విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ తకిఉద్దీన్ కి హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఆర్ఎస్ఐ గా పదోన్నతి పొందిన సందర్భంగా సోమవారం రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ నీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఏఆర్ఎస్ఐ పదోన్నతి చిహ్నం స్టార్ ను అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. పదోన్నతులు పొందిన వారు అందరూ రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# మోదీకి కులం లేదు దేశమే కుటుంబం

– కాంగ్రెస్ పార్టీలోనే కుల రాజకీయాలు ఎలా నడుస్తున్నాయో అందరికీ తెలుసు

– రేవంత్ రెడ్డి మాటలేమో ఎక్కువ పని మాత్రం సున్నా

– సుధవేణి మహేష్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు

*కోరుట్ల ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి ప్రతినిధి*



కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్యంగా రేవంత్ రెడ్డి, మోడీ గారి మీద అర్థంలేని విమర్శలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన ఇప్పుడు మోడీ గారి కులం గురించి మాట్లాడుతున్నారు. కానీ, నిజం ఏంటో మీకు తెలియాలి మోడీకి కులం లేదు.. దేశమే కుటుంబం నరేంద్ర మోడీజీ తన జీవితాన్ని దేశసేవకే అంకితం చేశారు. కుటుంబం, స్వప్ర యోజనాలు, వర్గపోట్లు ఇవేమీ ఆయన పాలిటి క్స్ లో లేవు. ఆయన ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, కష్టం చేసి, ప్రజల మద్దతుతో ఈ స్థాయికి ఎదిగారు. ఆయన జీవితమే ఓపెన్ బుక్. కులం పేరు చెప్పి పబ్బం గడుపుకోవడం కాంగ్రెస్ స్టైల్! మోడీ జీని ఓబీసీ కులానికి పరిమితం చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. కానీ ఆయన ఓ కులానికి చెందిన నేత కాదు దేశాన్ని ముందుండి నడిపిస్తున్న మహానేత దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు మోడీ గారిని మద్దతు ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి ముందు తన పార్టీ నేతల కులాలను లెక్క పెట్టుకోవాలి తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోనే కుల రాజకీయాలు ఎలా నడుస్తు న్నాయో అందరికీ తెలుసు. మోడీని విమర్శించే ముందు, రేవంత్ రెడ్డి మీ పార్టీ పరిస్థితిని అర్థం చేసుకోవాలి . నిజంగా రాహుల్ గాంధీకి ఓబీసీల మీద ప్రేమ ఉంటే, ఈ డెబ్బై ఏండ్లలో వాళ్ల కోసమేంటి చేశాడు రేవంత్ రెడ్డి మాటల మాంత్రికుడు, పనిలో సున్నా. తెలంగాణ కోసం రేవంత్ రెడ్డి జీ ఏమైనా తెచ్చారా ఎలాంటి ప్రాజెక్టులు, ఎలాంటి కొత్త ఉపాధి అవకాశాలు ప్రజలు ఇప్పుడు మాటలు కాదు, పని చేయాలని చూస్తున్నారు. కాబట్టి, రేవంత్ గారు, మోడీ గారి మీద మాటలు వేసే ముందు మిమ్మల్ని మీరు చూసుకోండి. మోడీ గారి నాయకత్వంలో దేశం అభివృద్ధి బాటలో దూసుకెళ్తాంది. అందుకే ప్రజలు 3 వ సారి మోడీ గారినే ప్రధాని చేయాలని నిర్ణయించుకున్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి పంపిణీ చేసిన నాయకులు

శివాలయంలో అన్నదానం కార్యక్రమం

*జమ్మికుంట, ఫిబ్రవరి17, ( ప్రజాజ్యోతి ):*



జమ్మికుంట పట్టణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆంధ్ర పాలకుల కబంధ హస్తాల నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ రథసారథి తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.. తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతోపాటు 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రతి ఒక్క పేదవాడికి అప్పన్న హస్తం అందించిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని, గొప్ప నాయకుడి జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణ ప్రజలు, వార్డు అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, తెలంగాణ వాదులు ఘనంగా జరుపుకోవడం ఎంతో శుభ పరిణామం కేసీఆర్ ఇటువంటి జన్మదినాలు అనేకం జరుపుకోవాలని వారు సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుతూ పట్టణంలో ఘనంగా కేక్ కట్ చేయడం జరిగింది... అనంతరం పట్టణంలోని బొమ్మల గుడి శివాలయంలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్, పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ పొడేటి రామస్వామి,నాయకులు మనోహర్ రావు, సత్యనారాయణ రావు,లింగారావు,ముద్రగడ నవీన్ కుమార్, దయ్యాల శ్రీనివాస్, దిలీప్,మద్ది సంపత్, భోగం వెంకటేష్, తోట లక్ష్మణ్,జెకె,వార్డు అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాణిక్యం, మంద రాజేష్, ఖదీర్, వీరస్వామి, శ్రీనివాస్, సలీం,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా సొగ్రబీ నియామకం



*కోరుట్ల ఫిబ్రవరి 17 ప్రజాజ్యోతి ప్రతినిధి*

జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలుగా కోరుట్ల కు చెందిన సోగ్రాభిని నియమించారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత రావు,జగిత్యాల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా సొగ్రాభి నియమకపత్రాన్ని అందుకున్నారు. కోరుట్ల పట్టణంకు చెందిన సొగ్రాభి మాట్లాడుతూ దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు దీవెనలతో నాపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షురాలుగా రెండో సారి అవకాశం కల్పించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి కృష్ణ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. నియామకానికి సహకరించిన జీవన్ రెడ్డి,ప్రభుత్వ విప్ లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్,వెంకటాపూర్ సత్యం రావు,మండల అధ్యక్షులు కొంతం రాజం,పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఇచ్చిన పదవికి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

